ధర్మారం: ధర్మారంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కరుణశ్రీ


జూలపల్లి : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి

కాల్వశ్రీరాంపూర్ : కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

మంథని రూరల్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా తెలంగాణ బాపు బర్త్ డే

తెలంగాణ బాపు కేసీఆర్ 70 వ జన్మదినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచి పెట్టారు. దవాఖానల్లో పండ్లు అందజేశారు. నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ధర్మారం, ఫిబ్రవరి 17: ధర్మారం మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. సంజీవని దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ సీనియర్ నాయకుడు పూస్కూరు జితేందర్‌రావు, నాయకులు పూస్కూరు రామారావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, రాజయ్య, స్వామి, ఏ శ్రీనివాస్, ఏ వేణు, వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్, తిరుపతి, ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్, రాజలింగయ్య ఉన్నారు.

జూలపల్లి, ఫిబ్రవరి 17 : జూలపల్లి, పెద్దాపూర్, కుమ్మరికుంట, నాగులపల్లిల్లో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈజీఎస్ పనుల ప్రదేశాల్లో కూలీలు కేక్ కట్ చేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీటీసీలు మల్లేశం, వెంకటేశం, శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ చొక్కారెడ్డి, వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎలిగేడు, ఫిబ్రవరి 17: ఎలిగేడు అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఆర్వీ లిటిల్ కిడ్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో నాయకులు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు మోహన్‌రావు, నారాయణపల్లి మాజీ సర్పంచులు కొండాల్‌రెడ్డి, రాజనర్సయ్య, నాయకులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి17 : తెలంగాణ బాపు కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఇక్కడ ఎంపీపీ సంపత్, జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, విండో చైర్మన్లు రాంచంద్రారెడ్డి, పురుషోత్తం, మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్,యూత్ అధ్యక్షుడు కుమార్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ దేవయ్య ఉన్నారు.

కమాన్‌పూర్, ఫిబ్రవరి 17: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ లక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీటీసీ-1 చంద్రశేఖర్, మాజీ సర్పంచులు సరిత, శంకర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మి మల్లు, యూత్ మండలాధ్యక్షుడు అనిల్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ముత్తారం, ఫిబ్రవరి 17: మచ్చుపేటలో తెలంగాణ బాపు కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు కిశన్ రెడ్డి, ఎంపీపీ ముత్తయ్య, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రమౌళి, మాజీ సర్పంచులు నూనె కుమార్, ప్రవంతీశ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సమ్మయ్య, రాజు ఉన్నారు.

మంథని రూరల్, ఫిబ్రవరి 17: మాతా శిశు దవాఖానలో పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు తెలంగాణ బాపు కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దవాఖానలో బాలింతలు, గర్భిణులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇక్కడ జడ్పీటీసీ సుమలతాశంకర్‌లాల్, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌గౌడ్, అనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్, రాజుగౌడ్, తదితరులు ఉన్నారు.

రామగిరి ఫిబ్రవరి 17 : కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా సెంటినరీకాలనీ బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు కుమార్ యాదవ్, నాయకులు సాంబయ్య, శంకర్, ప్రభాకర్ యాదవ్ ఉన్నారు.

పాలకుర్తి, ఫిబ్రవరి 17: అమెరికాలోని ఆస్టిన్ నగరంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నాయకుడు వ్యాళ్ల హరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ బాపు కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎన్ఆర్ఐ మిత్రులతో కలిసి కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసినట్లు పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ల అనసూర్యారాంరెడ్డి కొడుకు హరీశ్‌రెడ్డి తెలిపారు.

జ్యోతినగర్, ఫిబ్రవరి 17: కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండంలోని తబితా ఆశ్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు జన్మదిన కేక్‌కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ 20వ డివిజన్ కార్పొరేటర్ సతీశ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, షేక్, ఇంతియాజ్, కనకపాల్, జెన్కో యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, భోగె మల్లేశ్, కలవేని మల్లేశ్, వెంకటన్న, కుమారస్వామి, పిల్లి సాయి, ప్రశాంత్ ఉన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 17: గుంపులలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మడ్డి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. మల్లన్న ఆలయంలో కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఒజ్జె శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్, రమేశ్, మొ గిలి, కుమార్, వెంకటస్వామి, శ్యాం, అజయ్, వినయ్, సతీశ్, సాగర్, మధు, అనిల్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 17: పెద్దపల్లి రూరల్ మండలంలోని రాఘవాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో తెలంగాణ బాపు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. మండలాధ్యక్షుడు మర్కులక్ష్మణ్, సింగిల్ విండో డైరెక్టర్ కుమార్‌యాదవ్, నాయకులు కొమురయ్య, మల్లయ్య, సదయ్య, శంకర్ ఉన్నారు.

సుల్తానాబాద్‌రూరల్,ఫిబ్రవరి17: సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఎంపీపీ బాలాజీరావు, ఎంపీటీసీ శంకర్, బీఆర్ఎస్ నాయకులు అనంతరెడ్డి, రామారావు, శ్రీనివాస్‌గౌడ్, భూమేశ్‌కుమార్, రాజమల్లయ్య ఉన్నారు.

తెలంగాణ ప్రగతి ప్రదాత కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

మెడికల్ కళాశాలలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఫిబ్రవరి 17: తొమ్మిదన్న రేండ్లు ఆహోరాత్రులు శ్రమించి తెలంగాణను అన్నింటా అగ్రగామిగా నిలిపిన ప్రగతి ప్రదాత కేసీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కొనియాడారు. శనివారం 'ఖని'లో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చందర్ అతిథిగా పాల్గొని కేక్‌కట్ చేశారు. వైద్య కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ప్యాకెట్ మనీ అందించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంతర్గాంకు చెందిన కాం పెల్లి ఎల్లమ్మకు ఇల్లు నిర్మించగా నూతన గృహప్రవేశం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలోనే గడపడ గపకూ సంక్షేమ ఫలాలు అందాయని చెప్పారు. ఇక్కడ రామగుండం మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, జడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పొరేటర్లు పెంట రాజేశ్, శ్రీనివాస్, రమణారెడ్డి, కృష్ణవేణి, నాయకులు నడిపెల్లి మురళిధర్‌రావు, నూతి తిరుపతి, ఫీచరు శ్రీనివాసరావు, ఆడప శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, సింహాచలం రత్నాకర్, జహీద్‌పాషబూ, దాసరి ఎల్లయ్య, పిల్లి రమేశ్, గడ్డం నారాయణ, జక్కం తిరుపతి, సమ్మారావు, రాములు, శ్రావణ్ ఉన్నారు.

రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే

- బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, కోరుకంటి చందర్

పెద్దపల్లి, ఫిబ్రవరి17: 14 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటం సాగించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తొమ్మిన్నరేళ్లు సుపరిపాలన కొనసాగించి, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా తెలంగాణ భవన్‌లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. చందర్ మాట్లాడుతూ, అభివృద్ధి అంటేనే కేసీఆర్, కేసీఆర్ అంటేనే అభివృద్ధి అనే తరహాలో తొమ్మిదిన్నరేళ్లు పాలన సాగిందన్నారు. కేసీఆర్‌నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అముల నారాయణ, రాజ్‌కుమార్, నారాయణదాసు మారుతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో జీవించాలి : దాసరి

తెలంగాణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం పెద్దపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మండలాధ్యక్షుడు లక్ష్మణ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, యూత్ మండలాధ్యక్షుడు విక్రం గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు హనుమంతు, శ్రీధర్, చంద్రశేఖర్, స్వామి, అంజమ్మ ప్రశాంత్, కార్తీక్, కోఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం, నాయకులు ఉన్నారు.

పెద్దపల్లి : బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

క్రమశిక్షణతో విధులు నిర్వర్థించండి

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 17 : పోలీస్ విభాగంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు క్రమశిక్షణతో విధులు నిర్వర్థించాలని ఆర్జీ2 ఏరియా జీఎం సూర్యనారాయణ సూ చించారు. పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన 11 మంది అభ్యర్థులను శనివారం కార్యాలయ ఆవరణలో జీఎం సన్మానించారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ రవీందర్, సీఎంవోఏఐ ప్రతినిధి వెంకటరాంరెడ్డి, డీజీఎం(ప) రాజేంద్రప్రసాద్, డీవైపీఎం వేణుగోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, శిక్షకులు దేవారెడ్డి, హనీఫ్, సురేశ్ పాల్గొన్నారు.

విజిలెన్స్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా మురళీధర్ యాదవ్

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 17: విజిలెన్స్, యాంటీ కరప్షన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన వేల్పుల మురళీధర్ యాదవ్ ఎన్నికయ్యారు. కౌన్సిల్ చైర్మన్, న్యాయవాది డాక్టర్ రాజలింగు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం రామకృష్ణపూర్‌లో జరిగిన కౌన్సిల్ కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. కౌన్సిల్ బలోపేతంతోపాటు అవినీతి, సాంఘిక దురాచారాలను నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు చేయూత

కోలొసిటీ, ఫిబ్రవరి 17 : లయన్స్ క్లబ్ పీడీజీ లయన్ ఎస్‌వీ తపాడియా జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పారిశ్రామిక ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పీఎస్‌టీలు తమ సొంత ఖర్చులతో నర్సింగపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.3వేల విలువైన విద్యా ఉపకరణాలు అందజేశారు. క్లబ్ అధ్యక్షురాలు లయన్ విజయలక్ష్మి, కార్యదర్శి కళావతి, కోశాధికారి అగర్వాల్, తిలక్ చక్రవర్తి, జయప్రద, అగర్వాల్, రంగమ్మ పాల్గొన్నారు.

గనుల్లో అప్రమత్తంగా ఉండాలి

రామగిరి ఫిబ్రవరి 17 : గనిలో విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండి పని చేయాలని సేఫ్టీ జనరల్ మేనేజర్ కే గురవయ్య సూచించారు. జీఎం సేఫ్టీ రామగుం డం రీజియన్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన కేహెచ్‌ఎన్ గుప్తాతో కలిసి అడ్రియాల లాంగ్‌వాల్ గనిని సందర్శించారు. భద్రతలో తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఇక్కడ ఏరియా ఇంజినీర్ సీతారామం, సేఫ్టీ అధికారి వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి కే నాగేశ్వర రావు, సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ కే జనార్దన్, ఎస్‌వో రమేశ్ పాల్గొన్నారు.

రామగుండం బీ థర్మల్ సందర్శన

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 17: రామగుండంలోని 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య సందర్శించారు. రాష్ట్రంలోని థర్మల్ ప్రాజెక్టుల పర్యటనలో భాగంగా శనివారం రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రానికి విచ్చేసిన డైరెక్టర్ ప్లాంటులోని అన్ని విభాగాల లోకేషన్లను సందర్శించారు. అనంతరం డైరెక్టర్ అనంతరం ప్లాంటు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇక్కడ బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్ఈ విజేందర్, డీఈలు శ్రీనివాస రావు, శంకరయ్య, సత్య శ్రీనివాస్, కృష్ణ మూర్తి, బాలక్రిష్ణ, తదితరులు ఉన్నారు.

నగరాభివృద్ధికి తోడ్పడాలి

కోలొసిటీ, ఫిబ్రవరి 17: సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకవెళ్లడంలో తోడ్పాటునందించాలని అధికారులు, సిబ్బందికి నగర పాలక సంస్థ నూతన కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో విభాగాల వారీగా అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు గౌతమినగర్‌లోని డీఆర్‌సీసీ కేంద్రా న్ని సందర్శించారు. సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ రావు, ఎస్ఈ చి న్నారావు, ఈఈ సుచరణ్, ఏసీ రాజలింగు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరు మధుకర్ పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ ప్రదర్శనలో రాణించాలి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 17 : ఇన్‌స్పైర్ రాష్ట్రస్థాయి ప్రాజెక్టు ప్రదర్శన పోటీలు (2022-23)కు జిల్లా నుంచి ఏడు వినూత్న ఆవిష్కరణలు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి డీ మాధవి శనివారం తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థుల వివరాలను డీఈవో వెల్లడించారు. త్వరలో జరిగే ఎస్ఎల్ఈపీసీలో విద్యార్థులు రాణించాలని డీఈవో ఆకాంక్షించారు. విజేతలను డీఈవో మాధవి, జిల్లా సైన్స్ అధికారి బీ రవినందన్ రావు అభినందించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి 70 మంది విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డ్సుకు ఎంపికైనట్లు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు సమగ్ర కార్యాచరణ

పెద్దపల్లి, ఫిబ్రవరి 17: స్థానిక సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సమగ్ర కార్యాచరణ చేపడతామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్ తెలిపారు. శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఇటీవల ఆయన పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంచాయతీల్లో ప్రత్యేక పాలన సమర్థవంతంగా జరిగేలా పర్యవేక్షణ చేస్తానని స్పష్టం చేశారు.

కుటుంబ కలహాలతోనే తండ్రి హత్య

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 17: తండ్రి హత మార్చిన కేసులో పోలీసులు కొడుకును పోలీసులు అరెస్ట్ చేశారు. కుటుంబ కలహాలే ఈ హత్యకు దారితీసిందని పెద్దపల్లి ఏసీపీ కృష్ణ వెల్లడించారు. శనివారం తన కార్యాలయ ఆవరణలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. కేసు ఛేదనలో కీలకభూమిక పోషించిన సీఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్‌ను ఏసీపీ అభినందించారు.

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

BUILDING FOR SALE

★గోదావరిఖని జీఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

NAME CHANGE

★Gundla Pushpalatha W/o Gundla Venkatesham, H.No. 12-10-46, Sardar Nagar, Sircilla Town, Rajanna Sircilla Dist. My Name was changed as Gunda Pushpalatha W/o Gunda Venkatesham
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
" పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అలరించిన వీడ్కోలు

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ధర్మారం, ఫిబ్రవరి 17: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఎదగాలని ధర్మారం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ మన్నె దీన విద్యార్థులకు సూచించారు. శనివారం ఆ పాఠశాలలో టెన్త్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విడ్కోలు కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తాము పాఠశాలలో గడిపిన విషయాలను నెమరువేసుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల అలరించాయి. అలాగే, మండల కేంద్రంలోని సాధన జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యార్థుల విడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్సులతో అదరగొట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

కమాన్‌పూర్, ఫిబ్రవరి 17: దళితబంధు లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని శనివారం మంథని నియోజకవర్గ దళిత బంధు సాధన కమిటీ నాయకులు కమాన్‌పూర్ ఎంపీడీవో ఉమేశ్‌కు శనివారం వినతిపత్రం అందించారు. గత సర్కారు రెండో విడుతలో 1100 మంది లబ్ధిదారులకు సంబంధించి కలెక్టర్ ఖాతాల్లో నిధులు జమ చేసిందన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారుల ఖాతాల్లో వేయలేదన్నారు. వెంటనే ఈ నిధులు విడుదల చేసి న్యాయం చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నదన్నారు. ఇక్కడ దళిత బంధు సాధన కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఊట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆర్ల స్వామి, ప్రధాన కార్యదర్శి పొనగంటి రాజనర్సు, నాయకులు గద్దల శంకర్, కాదాసి తిరుపతి, కొల్లూరి తిరుపతి, నక్క శంకర్, రామస్వామ, అంబటి కనకయ్య, అగ్గిమల్ల నర్సయ్య, భూపెల్లి మల్లేశ్, శంకర్, స్వామి, పంతకాని రవి, మట్ట నర్సయ్య పాల్గొన్నారు.

మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 17: ఖనిలో సర్వే నంబర్. 709లోని 39 గుంటల భూమిని లీజుకు ఇస్తానని చెప్పి కమల్ లహోటియా, ఆనంద్ లాహోటియా దగ్గర డబ్బులు తీసుకొని ఇబ్బంది పెడుతున్న ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నేతలు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, మైస రాజేశ్‌పై చర్యలు తీసుకోవాలని మహానీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం పోలీసులకు విజ్ఞప్తి చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. కోట్ల విలువైన భూమిని బాధ్యులకు అప్పగించకపోవడం దారుణమన్నారు. ఇక్కడ అలువాల శంకర్, కండె కరుణాకర్, గందం శంకరయ్య, ఎదుల్లా ప్రభాకర్, పెరుక రాజేశం, మాచర్ల రమేశ్, అరేసల్లి క్రాంతికుమార్, ప్రశాంత్ ఉన్నారు.

ఈ సార్లు..సమయానికి రారు..

- ఇరిగేషన్ శాఖలో ఇష్టారాజ్యం
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం
- ఇబ్బందుల్లో ప్రజానీకం

ఖాళీగా ఉన్న ఈఈ కుర్చీ

ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ కుర్చీ

12 గంటల తరువాత విధులకు హాజరై సంతకం పెడుతున్న ఉద్యోగులు

మంథని, ఫిబ్రవరి 17: మంథనిలోని ఇరిగేషన్ ఈఈ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడంలేదు. మధ్యాహ్నం 12 గంటలు దాటితేగాని ఆఫీసు గడప తొక్కడంలేదు. దీంతో పని మీద కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మంథని ఇరిగేషన్ ఈఈ ఉద్యోగులు, సిబ్బంది విధి నిర్వహణలో అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారనే సమాచారం మేరకు శనివారం 'నమస్తే తెలంగాణ' ఉదయం 11 గంటలకు ఆఫీసుకు వెళ్లగా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఈ సమయంలో 12 మందికి గానూ కొండయ్య అనే ఆఫీస్ సబార్డినేటర్, జూనియర్ అసిస్ట